

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం
17 మే 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల


# ఎవరి ధీమా వారిదే?!

**ఎన్నికల సంగ్రామం ముగిసింది.. అభ్యర్థుల భవితవ్యం స్ట్రాంగ్ రూమ్‌కు చేరింది.. ఎవరు గెలుస్తారు.. ఎవరికి ఎంత మెజార్టీ వస్తుంది.. ఎక్కడ చూసినా ఇదే చర్చ, ఒక వైపు ప్రధాన పార్టీలలో టెన్షన్ పెరుగుతుంటే మరో వైపు బెట్టింగ్ రాయుళ్ల కొత్తకొత్త పంథాల్లో బెట్టింగ్‌లకు సిద్ధం కావవడంతో జిల్లాలో ఎవరి ధీమా వారిదే అనే విధంగా రాజకీయ వాతావరణం ఉంది.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంతరించుకుంది. రాష్ట్రంలో అత్యధిక ఓటింగ్ జరిగిన జిల్లాగా ఒంగోలు నిలబడటంతో పాటు అధిక ఓటింగ్ జరిగిన పార్లమెంట్‌గా ఒంగోలు, అధిక ఓటింగ్ జరిగిన అసెంబ్లీ నియోజకవర్గం దర్శి నిలిచింది. మరోవైపు నెల్లూరు పార్లమెంట్‌లో అధికంగా ఓటింగ్ జరిగిన అసెంబ్లీగా కందుకూరు నిలిచింది. ఇప్పటికే పోలింగ్ ప్రక్రియ పూర్తవడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్నాయి. రాబోయే ఫలితాలు ఎవరికి అనుకూలంగా మారతాయో అనే చర్చ జోరుగా జరుగుతుంది. ఇప్పటికే నియోజకవర్గాలలో టిడిపి, వైకాపా నాయకులు బూత్‌ల వారీగా జాబితాలు పట్టుకొని తమ పార్టీకి తమ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వస్తాయి, ప్రత్యర్థికి ఎన్నిక ఓట్లు వస్తాయని లెక్కలు వేయడంలో బిజీగా నిమగ్నమయ్యారు. తమ పార్టీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలుస్తాడని కాదు.. తమ పార్టీ అభ్యర్థికి మెజార్టీ వేలల్లో దాటుతుందని ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

వాస్తవానికి ఈ సార్వత్రిక ఎన్నికలల్లో పెరిగిన పోలింగ్ శాతాన్ని బట్టి అనేక మంది విశ్లేషకులు ప్రభుత్వ వ్యతిరేకత వలనే ఓటింగ్ శాతం పెరిగిందని ఇది తెలుగుదేశానికి కలసివచ్చే అంశంగా చెబుతున్నా, వైకాపా వర్గీయులు తాము అమలు చేసిన సంక్షేమానికి ప్రజలు మద్దతుగా భారీగా ఓటింగ్‌లో పాల్గొనడం వలనే ఓటింగ్ శాతం పెరిగిందనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఎవరి లెక్కలు వారికి ఉన్న కొంత ప్రభుత్వ వ్యతిరేకత ఓటింగ్ సరళిలో కనిపిస్తుందనే భావన వ్యక్తమౌతుంది. మరోవైపు యువత ఓటింగ్ పెరగడంపై కూడా విపక్షం ఆశలు పెట్టుకొని ఉండగా మహిళా ఓటింగ్ శాతం పెరగడంపై అధికారపార్టీ ఆశలుపెట్టుకుంది. జూన్ 4న జరిగే కౌటింగ్‌లో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

### జోరుగా బెట్టింగ్‌లు

జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ముగియడంతో తమ అభ్యర్థులు గెలుస్తారని ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, అనేక మంది బెట్టింగ్ రాయుళ్లు పందాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలలో భారీగా బెట్టింగ్‌లు జరిగాయి. కొన్నిచోట్ల ఒకటి రెండు రెట్టు ఇచ్చేలా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. మరి కొందరు పొలాలు, ఇళ్లను సైతం బెట్టింగ్‌లో పెట్టుకోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**స్ట్రాంగ్ రూమ్‌లలో అభ్యర్థుల భవితవ్యం**

**పెరిగిన ఓటింగ్‌తో తమకే అనుకూలమని చెబుతున్న తెదేపా**

**సంక్షేమానికి ఆకర్షితులై భారీగా ఓటింగ్‌కు వచ్చారంటున్న వైకాపా**

**లెక్కల వడబోతలో రాజకీయ నాయకులు**

**అభ్యర్థుల్లో మాత్రం టెన్షన్ వాతావరణం**

**జిల్లా వ్యాప్తంగా భారీగా బెట్టింగ్‌లు**



8 లో...

# స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రత

**కౌంటింగ్ వరకు అనునిత్యం పర్యవేక్షించాలి**

**రైజ్‌లో భద్రతా ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**మూడంచెల బందోబస్తుకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు**

# ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ కావాలి: జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ సురేష్‌కుమార్



వివరాలు 8లో




# సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు



అద్దంకి, మేజర్ న్యూస్: విద్యార్థులలోని ఆలోచనలను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు చుండూరు సుగుణరావు తెలిపారు. పట్టణంలోని బంగ్లా రోడ్డు నందుగల శాఖా గ్రంథాలయం నందు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమం రెండవ రోజు గురువారం జరిగింది. ఈనెల 15వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరాల ద్వారా కథలు చదవడం, ఆటలు ఆడించడం, పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజిక్, చెస్, క్యారమ్స్ వంటి ఇతర అంశాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు గ్రంథాలయము నందు సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ శిక్షణ శిబిరమునకు సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు వీరు ఫ్యాకల్టీగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను అదుపుచేయాలి

**- యంపిజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్**



మార్కాపురం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు మన రాష్ట్రంలో ప్రశాంతంగా పూర్తి అయ్యాయని సంతోషిస్తున్న సమయంలో మళ్లీ రాజకీయ కొట్లాటలు జరగడం బాధాకరమని యంపిజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ ఆవేదన వ్యక్తం చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో గలాటాలు జరిగే ప్రాంతాలను ముందుగా ఎన్నికల కమిషన్ గుర్తించిన ఆ ప్రాంతాల్లో ప్రత్యేక దళాలను మోహరించి ఉంటే ఈ గలాటాలకు ఆస్కారం ఉండేవి కాదని, సున్నితమైన ప్రాంతాల్లో ఇప్పటికైనా యంత్రాంగం భద్రతా దళాలను పంపి మళ్లీ తగాదాలు రిపిట్ కాకుండా చూడాలని, అలాగే రాజకీయ నాయకులు అడే ఆటలో ప్రజలు పావులుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో అల్లర్లకు తావు లేదని, రాజకీయ పక్షాలు తన కార్యకర్తలకు సంయమనం పాటించేలా కట్టడి చెయ్యాలని, అల్లర్లు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, అరాచక శక్తులపై కఠినంగా వ్యవహారించాలని యంపిజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు.

# శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖా గ్రంథాలయం మార్కాపురం నందు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం గ్రంథ పాలకులు శివారెడ్డి ప్రారంభించారు. ఈనెల 15 నుండి జూన్ 07వ తేది వరకు వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయం 8 గంటల నుండి 8.30 వరకు కథలు చదివి వినిపించడం జరుగు తుంది. 8.30గం. నుండి 10.00 గంటల వరకు పుస్తకములు చదివించడం 10.00 గంటల నుండి 10.10గం. వరకు విరామం 10.10గం. నుండి 10.30 వరకు పుస్తక సమీక్షలు 10.30 నుండి 11:30 వరకు





చిత్రలేఖనం, సంగీతం, చదరంగం, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడును. పై కార్యక్రమంకు స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చువారు గ్రంథ పాలకున్ని సంప్రదించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయంకు పంపించవలసినదిగా గ్రంథపాలకుడు జి.వి.శివారెడ్డి కోరుచున్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9441586788ను సంప్రదించాలన్నారు.

# ఏబియం ఆస్తుల విషయంలో కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏబియం ఆస్తులు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక ఎస్ఐబి చర్చిలో గురువారం ఫీల్డ్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబిఎం హైస్కూల్‌కు చెందిన వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అక్రమ రిజిస్ట్రేషన్‌ల ద్వారా క్రయవిక్రయాలు చేసి మార్కాపురం మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపట్టినారన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 8వ తారీఖున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి దురాక్రమణదారులకు నోటీసులు జారీ చేసి అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గత ఏడాది నుంచి నేటి వరకు పలు పర్యాయములు మేము అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం ఏమీ కనిపించడం లేదని వాపోయారు. ఈలోగా సాధారణ ఎన్నికలు రావడంతో అధికారులను కలవడానికి వీలు లేకపోయిందన్నారు. ఏబియం ఆస్తులను దురాక్రమణ చేసి అన్యాయంగా కోట్ల రూపాయలు దండుకుంటున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తదుపరి కార్యాచరణను జూన్ మాసంలో తెలియజేస్తామన్నారు. కరస్పాండెంట్ సెక్రెటరీ నార్నెపాటి అబ్రహం డానియల్, భూదాల ప్రేమ్ కుమార్, వేశపోగు అబ్రహం, వేశపోగు ప్రసాద్, పాస్టర్లు రెవరెండ్ విజయ్ భాస్కరరావు, పులుకూరి ఆండ్రూస్, జెడ్డా పీటర్, లాయర్ చిలక చక్రవర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కుక్కల దాడికి 15 గొర్రెలు మృతి

**- ఒకటిన్నర లక్ష ఆస్తి నష్టం**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో పారాబత్తిన మాలాద్రి చెందిన గొర్రెలు ఉన్నాయి. అందులో గొర్రెలదొడ్డిలో గొర్రెలను ఉంచగా కుక్కలు ఒకసారిగా దాడికి పాలుపడ్డాయి. దీంతో 15



గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల యాజమాన్యం పాల బత్తిన మాలాద్రి తెలిపారు దీని అంచనా విలువ ఒకటిన్నర లక్ష రూపాయలు తనకున్న ఆస్తి గొర్రెలని వాపోయారు. ఈ సంఘటన గురువారం జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామంలో పారాబత్తిన మాలాద్రి గొర్రెల దొడ్డిలో చోటు చేసుకుంది. ఇలా జరగడంతో గొర్రెల యాజమాని దిగారుపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల రైతులు కూడా స్థానికులు అక్కడి చేరుకున్నారు. ఇలా జరగడం బాధాకర విషయం అని నెల్లూరుపాడు గ్రామ ప్రజలు చెబుతున్నారు.

# మహిళల ఓట్లు ఎవరికో వారే విజేతలు...

**- ఇరుపార్టీల అనుచరులు తమదే గెలుపు అంటూ లెక్కలేస్తున్నారు....**

**- జూన్ 4వ తేది వరకు వేచి చూడాల్సిందే.....**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్లణ మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు అధికంగా ఓటింగ్‌లో పాల్గొనటం చర్చనీయాంశంగా మారింది. జగన్‌ప్రభుత్వం ఇచ్చిన పథకాల వల్లే మహిళలు అధికంగా ఓట్లు వేయడానికి వచ్చారని అధికార పార్టీ అభ్యర్థి వర్గాలు... ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ కూటమి ఇచ్చిన మెనిఫెస్టోలో మహిళలకు అదికంగా ప్రాధాన్యత ఇవ్వటం వల్ల కూటమి అభ్యర్థికి మహిళలు ఓట్లు వేశారని కూటమి అభ్యర్థి అనుచరులు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ దఫా భారీగా పోలింగ్ జరగడం తమకే అనుకూలమని సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున మరియు పార్టీ అనుచరులు, కార్యకర్తలు..... సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బి.ఎన్.విజయ్‌కుమార్ మరియు పార్టీ అనుచరులు, కార్యకర్తలు లెక్కలు వేసుకుంటున్నారు. కూటమి ఇచ్చిన మెనిఫెస్టోలో మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ. 15 వేలు, ఏడాదికి మూడు సిలెండర్లు వంటి పథకాలు మహిళలను ఆకర్షించటం వల్లే కూటమి అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్‌కు మహిళలు భారీగా ఓటింగ్‌లో పాల్గొని కూటమి అభ్యరికి వేశారని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి పలు చర్యలు చేపట్టి, ఆ వర్గాలను ఉన్నత స్థితికి తెస్తున్న సి.ఎం.జగన్ నవరత్నాలు ప్లస్‌తో కూడిన మెనిఫెస్టోతో మరోసారి సంపూర్ణ భరోసా కల్పించటం, మహిళలకు ఇచ్చిన పథకాలు తమకు మేలు చేస్తాయని అని వైసీపి నాయకులు, కార్యకర్తలు లెక్కలు వేసుకుంటున్నారు. ఏమైనా ఈ దఫా మహిళల అధిక ఓటింగ్ ఎవరికి మేలు చేస్తుందో..జూన్ 4వ తేది వరకు వేచి చూడాల్సిందేనని అంటున్నారు. అంత వరకు ఎవరి లెక్కలు వారివే.

# వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**- ఎన్నికల ఓటింగ్ శాతం పెరగడమే నిదర్శనం**

**- తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారని ఇందుకు సోమవారం జరిగిన పోలింగ్ లో ఓటింగ్ శాతం పెరగడమే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నేటి దినపత్రిక సూర్యతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏలూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు చమర గీతం పాడేందుకు ఓటరు కసితో ఓటు వేశారన్నారు. జూన్ 4వ తేదీ తరువాత వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. టిడిపి కనిగిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 20వేల ఓట్ల మెజారిటీతో గెలుపు ఖాయం అన్నారు.

# ఉచిత ఈఎన్‌టి వైద్యశిబిరానికి స్పందన

చీరాల, మేజర్ న్యూస్: శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఈఎన్‌టి వైద్య శిభిరానికి విశేష స్పందన వచ్చినట్లు హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు అన్నారు. స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ ఆవరణలో గురువారం ఉచితంగా చెవి, ముక్కు, గొంతు వైద్య శిభిరాన్ని నిర్వహించగా వైద్య నిపుణురాలు డాక్టర్ స్రవంతి అనేక మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. తెల్లకార్డు ఉన్న సుమారు 55 మందికి డాక్టర్ స్రవంతి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షుగర్ స్పెషలిస్ట్ జి నవీన్, డాక్టర్ తాడివలస కుమార్, జీఎం తాడివలస సురేష్ హాస్పటల్ సిబ్బంది తదితరులున్నారు.



# జ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

చీరాల, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలు జ్ఞాన బాంఢాగారాలు అని గ్రంధపాలకురాలు డి ధనమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే



బోధనను గ్రంథపాలకురాలు డి ధనమ్మ వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీతి కథలు, జాతీయ నాయకులు జీవిత చరిత్ర పుస్తకాలు అనేక రకాల పుస్తకాల గురించి విద్యార్థులకు వివరించారు. వేసవి సెలవులను నిరుపయోగం చేసుకోకుండా గ్రంథాలయాలకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు పంపాలని గ్రంథపాలకురాలు ధనమ్మ అన్నారు.

# దళిత యువకులు అల్లర్లకు, గొడవలకు దూరంగా ఉండండి : సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్నికలు ముగిసినప్పటికీ అనేక ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మధ్య గొడవులు జరుగుతున్నామని, ఆ గొడవలకు, అల్లర్లకు దళిత యువకులు దూరంగా ఉండాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ కోరారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల అనంతరం కొన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, దళిత యువకులను ప్రలోభ పెట్టి, గొడవలకు ప్రోత్సహించే ప్రమాదం ఉందని, ప్రలోభాలకు ఆశపడి గొడవలు, అల్లర్లలో పాల్గొంటే పోలీస్ కేసులు నమోదు అవుతాయ, దాని ద్వారా పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి, డబ్బులు, పరువు పోగొట్టుకొని, మన వలన మన కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని సుజన్ మాదిగ కోరారు. యువకుల మీద పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయితే, భవిష్యత్తులో ఉద్యోగాలు రావని, రౌడీషీట్లు కూడా తెరిచే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఎలక్షన్ కమిషన్ అమల్లో ఉన్నప్పుడు, పోలీస్ కేసులు నమోదైతే ప్రతి ఎలక్షన్‌కు వీరిని తీసుకువెళ్లి, పోలీస్ స్టేషన్లో ఉంచుతారని, ఎవరెన్ని ప్రలోభాలు పెట్టిన, ఆశ చూపించిన, మీ విలువైన భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని సుజన్ మాదిగ అన్నారు.

# షష్టిపూర్తి అంటే ఏంటీ ? ... ఎందుకు చేస్తారు?



మానవుని సంపూర్ణ ఆయుర్దాయం 120 సంవత్సరాలు అని జ్యోతిష్య శాస్త్రం చెబు తున్నది. 60 సంవత్సరాలు నిండినప్పుడు చేసుకునేది షష్టిపూర్తి. ప్రతివారికీ మృత్యువు 60వ యేట ఉగ్ర రథుడు అను పేరుతో, 70వ యేట భీమరథుడు అను పేరుతో, 78వ యేట విజయరథుడు అను పేరుతో ఎదురుచూస్తుంటాడు. ఆరోగ్య సమస్యలకు తట్టుకోవటానికి చేసే శాంతి ప్రక్రియ షష్టిపూర్తి. బృహస్పతి, శని 30 సంవత్సరా లకు మానవుని జన్మకాలంలో ఉన్న రాశికి చేరటానికి 60 సంవత్సరాలు పడుతుంది. వాళ్ళిద్దరూ తాము బయలుదేరిన రాశికి చేరుకోవటంతో మానవుని జీవితం మరలా ప్రారంభమవుతుంది. తిరిగి జీవితం ప్రారం భం ఐనట్లు సంకేతం.మానవుడు పుట్టిన తెలుగు సంవత్సరాలు (60) నిండుతాయి కనుక షష్టిపూర్తి. షష్టిపూర్తి సందర్భంగా ఆయుష్కామన యజ్ఞము చేస్తారు. ఆయువు ను కోరి చేయు యజ్ఞము ఆయుష్కామన యజ్ఞము పెద్దలు ఈ ఆయుష్కామన యజ్ఞాన్ని చేసే పద్ధతిని ఇలా చెప్పారు.' తెల్లని నూతన వస్త్రముపై తూర్పు దిక్కుగా 12 గీతలు గీచి వాటిమీద అయిదు గీతలు గీసి మొత్తము 60గదులు వచ్చే విధంగా చేస్తారు. వరుసకు 12అయిదు వరుసలు తూర్పు దిక్కున బియ్యం పోసి కలశం ఉంచుతారు. ప్రభవ నుంచి క్షయ వరకు 60 సం "అధిదేవతలతో ఆవాహన చేస్తారు. దక్షిణాయన ఉత్తరాయణ దేవతలను, 6ఋతువులను 12మాసములను ఆవాహన చేస్తారు. పక్షములను, తిదులను వారము లను - వారదేవతలు అయిన - సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శనిని ఆవాహన చేస్తారు - వీరికి అధిదేవతలు - అగ్ని, జలము, భూమి, విష్ణువు ఇంద్రుడు, ప్రజాపతిలని ఆవాహన చేస్తారు - వీరికి అధిదేవతలు శివుడు, దుర్గ, కుమారస్వామి, బ్రహ్మ - ఇంకా ఏకాదశ రుద్రులు, నక్షత్ర దేవతలు 27 యోగములు 11 కరణములు ఇలా అందరి దేవి దేవతా స్వరూపాలని మృత్యుంజయుని ఆవాహన చేసి బ్రాహ్మణో త్తములు మంగళాచరనముల తో వేదయుక్తంగా ఈకార్యక్రమం జరిపి స్తారు.అపమృత్యు నివారణార్థం హోమాల్ని, జపా లని కూడా చేస్తారు. తదుపరి బ్రహ్మ లను సత్కరించి బంధుమిత్రులతో విందు ఆరగి స్తారు. పూర్వ కాలంలో పురుషుడు ఏవేడుక చేసుకున్నా భార్యకు కూడా జరిగినట్టే భావిం చేవారు కనుక స్త్రీలకు మళ్ళీ విడిగా షష్ఠి పూర్తి చేసే ఆచారంలేదు. పెళ్లి సాధారణంగా జరగాలి. షష్టిపూర్తి ఘనంగా జరగాలని పెద్దల మాట. ఎందు కంటే షష్టిపూర్తి దృఢ మైన ఆత్మీయ తల సుగంధం పరిమళించే సందర్భం కనుక. బిడ్డలు తమ కృతజ్ఞతను తమ తల్లిదండ్రులకు అర్పించుకొనే అపురూప సందర్భం షష్టిపూర్తి.

# మినరల్ వాటర్ వేడి చేసి త్రాగవచ్చా? అలా త్రాగితే ఏమౌతుంది...!



శీతాకాలం మరియు వర్షాకాలం ప్రారంభం కావడంతో, జ్వరం, జలుబు, తలనొప్పి, అనారోగ్యాలు, ఉబ్బసం మరియు తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. ఆ సందర్భాలలో నీరు ఎక్కువ దాహంతో పడుతుంది. మీరు ఎంత శుభ్రమైన నీరు తాగినా, మీరు ఎప్పటికీ సంతృప్తి చెందరు. ఆ సమయంలో మన నాలుకకు వేడి నీటిని త్రాగడం తప్ప వేరే మార్గం ఉండదు. చల్లని, వర్షాకాలం చలి మరియు వర్షాకాలంలో మీరు ఎంత నీరు తాగినా,గొంతులో పొడి పెరుగుతూనే ఉంటుంది. ఇలాంటి సమయాల్లో దాహం కోసం వేడినీరు తాగుతారా? వీటికి కలుషితమైన నీరు అనుమానంతో సాధారణ నీరు తాగాలా లేక మినరల్ వాటర్ తాగాలా అనే గందరగోళం మీకు ఉంటుంది. మీరు దాని గురించి ఇక్కడ తెలుసుకోచ్చు. మినరల్ వాటర్ వేడి చేయ వచ్చా? మన శరీరానికి అవసరమైన ఖనిజాలు, మినరల్ లవణాలు మరియు శుద్ధి చేసిన లవణాలతో కలిపి మినరల్ వాటర్ వేడిచేసి త్రాగితే, దానిలోని అన్ని పోషకాలు పోతాయి అని మనలో కొందరు వినే ఉంటారు. కాబట్టి నిజం ఏమిటి? శుద్ధి చేసిన నీరు సాధారణంగా మనం బయట నీరు కొని తాగుతాం. కొన్ని నిర్దిష్ట బ్రాండ్లు మినహా అన్నీ ఆర్వో. అది శుద్ధి చేసిన నీరు. మనలో కొందరు కొన్ని వేలు ఖర్చు చేసి మన సొంత ఇళ్లలోనే ఇన్‌స్టాల్ చేసుకుంటారు. అంటే మనం తాగడానికి శుద్ధి చేసిన నీటిని ఉపయోగిస్తున్నాం. పోషకాలు అయిపోతాయా? శుద్ధి చేసిన నీటిలో ఉన్న అధిక భాస్వరం లాంటి లవణాలు శుద్ధీకరణ సమయంలో విడుదలవుతాయి. అది కాకుండా ఇతర పోషకాలు విడుదల చేయబడవు. భాస్వరం ముగిసిన తర్వాత, ఇది సాధారణ తాగునీటిలా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని సాధారణ నీటి మాదిరిగానే వేడి చేయవచ్చు. అందువలన పోషకాలు విడుదల చేయబడవు. బాక్టీరియా నీటిని మళ్లీ మళ్లీ వేడి చేయవచ్చా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మీరు మళ్లీ వేడి చేసి త్రాగవచ్చు. తద్వారా నీటిలోని పోషకాలు విడుదల కావు. సాధారణంగా మనం ఒక విషయం అర్థం చేసుకోవాలి. నీరు బాహ్య మాధ్యమం లాంటిది. వేడి మరియు గాలి దానిపై పడినప్పుడు, అవి నీటిని ప్రభావితం చేయటం ప్రారంభిస్తాయి. నీటిలో గాలి మరియు వేడి బ్యాక్టీరియా ఏర్పడటం ప్రారంభిస్తుంది. ఇది సాధారణ నీరు, శుద్ధి చేసిన నీరు మరియు మినరల్ వాటర్‌కు వర్తిస్తుంది. ఎంత సమయంలో మీరు వాటర్ బాటిల్ లేదా మినరల్ వాటర్ బాటిల్ తెరిచిన తర్వాత 24 గంటల్లో వాడటం మంచిది. లేకపోతే అందులో బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవు తుంది. అందుకే మినరల్ వాటర్ బాటిల్స్ కూడా మళ్లీ తాగి విస్మరించవాలని, తిరిగి వాడకూడదని వారు అంటున్నారు. ఎత్తైన ప్రాంతాలలో సాధారణంగా నీటి శుద్దీకరణ వ్యవస్థ పాశ్చాత్య దేశాలకు మరియు మన దేశాల మధ్య చాలా తేడాలు కలిగి ఉంది. ఎత్తైన ప్రదేశాలలో, స్వచ్ఛమైన జలపా తాల నుండి నీరు శుద్ధి చేయబడి, అవసరమైన నిష్పత్తిలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం మరియు కాల్షియం వంటి ఖనిజాలతో కలుపుతారు. అది నిజంగా మినరల్ వాటర్. స్వేదన మినరల్ వాటర్ తాగవద్దు. ఇటువంటి స్వేదనం అదనపు ఖనిజాలను పనికిరానిదిగా చేస్తుంది.

# శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 17 నుండి 27వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుధీష్ చంద్రారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధి కారి కె.పెంచల వరప్రసాద్ గురువారం తెలిపారు. 17వ తేదీ అంకురార్పణ, 18వ తేదీ ధ్వజారోహణ, చప్పరసేవ, హంస వాహనం, 19వ తేదీ చప్పరసేవ హంస వాహనం, 20వ తేదీ చెప్పరసేవ సింహవాహనం, 21వ తేదీ పొన్న మాను హనుమంత సేవ, 22వ తేదీ మోహిని ఉత్సవం గరుడవాహన సేవ, 23వ తేదీ సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, ఏనుగు సేవ, 24వ తేదీ ఉదయం శ్రీ స్వామివారి కళ్యాణం, సాయంత్రం రథోత్సవం, 25వ తేదీ చప్పరసేవ దొంగల దోపు, 26వ తేదీ ముసుగుల సేవ ధ్వజావరోహణ, 27వ తేదీ రాత్రి ఏకాంత సేవ, అలాగే 21 నుండి 23వ తేదీ వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. మండల పరిధిలోని చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు కోరారు.

# డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య తెలిపారు.జాతీయ డెంగ్యూ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం కనిగిరి పట్టణంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, పరిసరాల శుభ్రత ముఖ్యమని సూచించారు. ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలలో ఎడిస్ అనే ఆడ దోమ వల్ల డెంగ్యూ, చికెన్ గునియా వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రియర్శ నంద, డాక్టర్ ఫణి, డి.పి.ఎం.ఓ ప్రసాద్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ నవ కుమార్, కరేటే మాస్టార్ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గా దేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ ను జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గాదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. జిజిహెచ్‌లో ప్రజలకు సేవలు అందించే విష యంలో సూపర్ స్పెషా లిటీ సేవలు వినియోగించు కోవాలని, ఆరోగ్యశ్రీ సేవలు గణనీయంగా పెరగాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గాదేవికి కలెక్టర్ సూచించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కలెక్టర్‌ను కలిసిన దుర్గాదేవిని అభినందించారు.

## బాపట్ల జిల్లా కూటమి కైవసం: సలగల



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాలో కూటమి పార్టీలు జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో గెలిచి జిల్లాను కైవసం చేసుకుంటాయని బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు చెప్పారు. బాపట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో టిడిపి శ్రేణులపై వైసీపీ నాయకులు అమానుషంగా దాడి చేశారన్నారు. టీడీపీ పార్టీకి ప్రజలు మొగ్గు చూపటంతో ఓటమి భయం జీర్ణించుకోలేని వైసీపీ శ్రేణులు ఇలాంటి దాడులను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పొత్తులో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో తమ ఓటింగ్ ను కూటమి అభ్యర్థులకు మళ్లించడం జరిగిందన్నారు. బాపట్లలో జరిగిన ఘర్షణలపై ఎన్నికల కమిషన్ కు బాపట్ల జిల్లా పోలీసు పరిశీలకులుకు ఫిర్యాదు చేశామన్నారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన పర్చూరు వాసులకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. త్వరలోనే బాపట్ల పట్టణంలో జిల్లా స్థాయి టిడిపి కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు.

## కొండయ్యకు యానాదులు కొండంత అండ: శంకర్ ప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థి అయిన మాల కొండయ్య ను తెదేపా కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపి, ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపి, ఓటు వేసిన మా యానాది కుటుంబాలకు మీరు గెలిచిన తర్వాత చీరాల నియోజకవర్గం లో వారికి ఇళ్ళు, నివాస స్థలాలు, లోన్లు ఇప్పించాలని కోరారు యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య సానుకూలంగా స్పందించి యానాదుల అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవినుతాల మాజీ ఎంపిటిసి గవిని వెంకటేశ్వర్లు, జి. ఏడుకొండలు, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో 2వ రోజు వేసవి శిక్షణా శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం 2వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు పుస్తకపఠనం, స్టోరీ టెల్లింగ్, విద్యార్థినీ, విద్యార్థులచే కథలు చదివించటం, కథలు చెప్పించటం జరిగింది. ఈ కార్యక్రమంను ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం ఉద్దేశ్యం పిల్లలలో పుస్తక పఠనం అలవాటు చేయటం, వారిలో సృజాత్మకతను పెంపొందేలా చేయటంతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలపై అవగాహన కల్పించటం వారితో పుస్తకాలు చదివేలా ఆసక్తిని కల్పించటం అని, ఈ చక్కని అవకాశాన్ని ప్రతి విద్యార్థి కూడా సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరం ఈనెల 15 నుండి జూన్ 7వ తేది వరకు నిర్వహించబడునని తెలియచేశారు.

# వేమూరులో పడకేసిన పారిశుద్ధ్యం

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందని, గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణలో విఫలమయ్యారని వేమూరు నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ధూరు భాగ్యరాజ్ విమర్శి ంచారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వేమూ రు నుండి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసిన భాగ్యరాజ్ ఎన్నికల అనంతరం నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించారు. సాధారణంగా ఇండిపెండెంట్ గాను చిన్న పార్టీల అభ్యర్థులు ఎన్నికల అనంతరం ప్రజాక్షేత్రంలో కనిపించడం అరుదు.కానీ భాగ్యరాజ్ అందుకు భిన్నంగా అనునిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని శ్రమించటం చెప్పుకోదగ్గ విషయమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఈ క్రమంలో గురువారం ఆయన వేమూరులోని మాదిగపల్లి లో పర్యటించారు. అక్కడి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి మురుగునీరు రోడ్లపై నిలువ ఉండటాన్ని ఆయన గమనించారు.తద్వారా అక్కడ దుర్వాసన రావడం,దోమలు ఉధృతి చెంది రోగాలకు కారణమయ్యే పరిస్థితి ఉన్నట్లు గమనించారు. అంతే కాకుండా ఆ ప్రాంతవాసులు పడుతున్న ఇక్కట్లను గురించి స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పంచాయతీ సిబ్బందితో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని వారికి భరోసా ఇచ్చారు.ఈ విధంగా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిని ఎన్నుకుంటే బాగుంటుందని స్థానికులు చర్చించుకో వడం చెప్పుకోదగ్గ విషయం.



## కోవిలంపాడులో ఉచిత ఇంగ్లీష్ కోచింగ్ ప్రారంభం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో వేసవి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామంలో పిల్లలకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉచితంగా స్వంత ఖర్చుతో స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ బుజ్జిబ్రదర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అదేవిధంగా నేటి సమాజంలో ఇంగ్లీష్ మీడియం విద్యకు అధికప్రాధాన్యత ఉన్నట్లు ఇంగ్లీష్ విద్యతోనే ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణించగలరని ఇంగ్లీష్ విద్యను అలవర్చుకుని గ్రామపంచాయతీ పరిధిలో పిల్లలు సులభతరంగా ఇంగ్లీషులో రాణించాలని పిల్లలు ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి, హెచ్‌యం శివప్రసాద్, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణంలో ఉలిక్కిపడ్డ సంఘటన





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బుధవారం రాత్రి హత్య జరిగిన విధానం బాపట్ల పట్టణం ఉల్లిక్కిపడేలా చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి బాపట్ల పట్టణం చీలు రోడ్డు కొడాలి నందు షాపులలో టీ మాస్టర్ గా పనిచేస్తున్న నాయుడుకుప్పం జైపాల్ మరియరాణి కాలనీవాసి మద్యానికి బానిసై కుటుంబ పోషణ పై శ్రద్ధ చూపని తరుణంలో భార్య అతడిని వదిలి కొడుకు ప్రశాంత్ ను తీసుకొని పుట్టింటికి వెళ్లి భవన నిర్మాణ కార్మికురాలిగా జీవనం సాగిస్తూ ప్రశాంత్ ను చదివించుకుంటూ కాలం గడిపింది. ప్రశాంత్ కు చదువు అబ్బలేదు డ్రైవింగ్ నేర్చుకొని కారు తోలుకుంటున్నాడు వ్యసనాలకు బానిసై గొడవలకు వెళుతూ ఒకరి హత్యకు సంబంధించి ప్రధాన నిందితుడిగా శిక్ష అనుభవిస్తూ పూచికత్తుపై బయటికి వచ్చిన సందర్భంగా నెల రోజుల పాటు ఇంట్లో నుంచి బయటికి రాకుండా జాగ్రత్త పడ్డాడు ఈ తరుణంలో తండ్రికి బాగోక బాపట్ల వచ్చాడని అది గమనించిన కొంతమంది అతడిని అనుసరించి బాపట్ల బస్టాండ్ సెంటర్లో అందరూ చూస్తుండగా విచక్షణారహితంగా కత్తులతో దాడి చేసి చంపేశారని పాత గొడవలే హత్యకు గల కారణమని అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని నిందితుల సమాచారం చాకచక్యంగా డి.ఎస్.పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఉప్పు శ్రీనివాసులు పూర్తి వివరాలు సేకరించామని త్వరలోనే పత్రిక ముఖంగా తెలియపరుస్తామని అన్నారు.

## బాపట్లలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.యస్. విజయమ్మ అధ్యక్షతన బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి డెంగ్యూ వ్యాధి గురించి ప్రజలకు బాపట్ల పట్టణం నందు అవగాహన ర్యాలీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మానవహారం ఏర్పరిచి నినాదాలతో అవగాహన కల్పించారు.డెంగ్యూ వ్యాధి రాకుండా దోమలు సమాజంలో ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించుట ప్రజలకు విస్తృత సమాచారాన్ని అందించారు. దోమతెరలు వాడుట, దోమ కాటు నుండి రక్షణ పొందుట పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవలెను.ప్రతి శుక్రవారం రోజును ఫ్రైడే ని డ్రైడేగ పాటించాలి.పరిసరాలలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వాడి పారేసిన పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసులలో నీటి నిల్వలు లేకుండా చూడవలెను.నీటి నిల్వలు ఉన్నచోట దోమలు పెరగకుండా నీటిలో కిరోసిన్ కానీ మడ్డి ఆయిల్ గాని చల్లాలి అని తెలియజేశారు.

## కానాల శ్రీనివాసరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ధరణి అపార్ట్మెంట్ నందు నివాసం ఉంటున్న వైసీపీ నాయకులు కానాల శ్రీనివాసరెడ్డి ని గురువారం ఎమ్మెల్యే అన్నా రాంబాబు కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డితో ఎమ్మెల్యే అన్నా కాసేపు మాట్లాడారు. అనంతరం వారి ఆరోగ్య క్షేమ సమాచారాలు ఎమ్మెల్యే అన్నా తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి ఆనందబాబు 10వేలతో విజయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజక వర్గంలో తెలుగుదేశం ఉమ్మడి కూటమి అభ్యర్థి,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 10 వేలకు పైచిలుకు ఓట్లతో మెజార్టీ సాధించబోతున్నట్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి,భట్టిప్రోలు మండల మాజీ వైస్ ఎంపీపీ కనపర్తి సుందరరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో రెండు వేలకు పైగా తెలుగుదేశం పార్టీ ఆధిక్యత సాధిస్తుందని,మండలంలోని 15 గ్రామ పంచాయతీ పరిధిలో 6 వేలకు పైగా ఆనందబాబుకు ఆధిక్యత వస్తుం దని సుందరరావు తెలిపారు.ప్రతి దళిత వాడలో ఓటు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకే ఓటు పడిందని, దళితులంతా ఉమ్మడి కూటమి వైపు అడుగులు వేశా రని సుందరరావు చెప్పారు. ఉమ్మడి కూ టమి 145 సీట్లతో,ఆనందబాబు 10,000 పైగా మెజారిటీతో విజయం సాధించ బోతున్నారని సుందరరావు తెలిపారు.

## వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారిపల్లె గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేక అలంకరణ చేసిన కళ్యాణ మండపం నందు పీఠంపై పట్టువస్త్రాలు పూలమాల లతో అలంకరణ చేసిన శ్రీసీతారామ లక్ష్మణ స్వామివార్లను ప్రతిష్ఠించి అనం తరం ఉభయదాతలచే మేళతాళాలు మంత్రోచ్ఛరణల మధ్య వేదపండితులు వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపించారు. అనంతరం స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి కర్పూరహా రతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారి అధ్వర్యంలో భోజనవితరణ కార్యక్ర మం నిర్వహించారు. సీతారామ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొన్నది.

## వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓంకార్ మినరల్స్ యజమాని పొత్తూరి శివరావ్ ధర్మపత్ని మాధవి వివాహ దినోత్సవం, జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం, అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పొత్తూరి శివరావ్ మాట్లాడుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తామని తెలియజేశారు. ఆశ్రమ నిర్వాహకుడు శివరాజేష్, అంజని దంపతులకు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరు సుబ్బారావు పార్వతి దంప తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షు లు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడిని కలిసిన మండల టీడీపీ నేతలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల టిడిపి నాయ కులు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనే యులును మర్యాద పూర్వకంగా మండల టిడిపి నాయకులు కలిశారు. జి.వి.ఆంజనేయులును జిల్లా తెలుగు యువత నాయకులు బేతపూడి రామారావు, కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, బొల్లేపల్లి వెంకట రావులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాకుమాని నాగేశ్వరావు దశ దిన కర్మలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో నేడు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా మరమ్మత్తుల నిమిత్తమై నిలిపివేయనున్నట్లు ఎఇ ఎం శ్రీనివాసులు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 33 కెవి మెయిన్ లైన్ మరమ్మతులు మరి యు సపోర్ట్ పోల్ లు ఏర్పాటు చేయు నిమిత్తమై సరఫరా మండలం మొత్తం మీద నిలిపి వేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ మరమ్మత్తుల నిమిత్తమై ఒక రాజు పాలెం ఫీడర్ మాత్రం తప్ప మిగతా అన్ని ఫీడర్లు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని ఆయన తెలియజేశా రు.

## నంబూరి కోటేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని 20వ వార్డుకు చెందిన నంబూరి కోటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నరసరావుపేటలోని జిబిఆర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం చికిత్స పొందుతున్న కోటేశ్వరరావును పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కొనేటి అనిల్ తదితరులున్నారు.

# చినుకు పడితే పువ్వాడి రాధాకృష్ణ నగర్ చెరువే

- కాలువల్లేక రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోతున్న నీరు
- వర్షం పడితే రోజుల తరబడి బురదమయం
- రాకపోకలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



పామూరు, మేజర్‌న్యూస్: చిన్న పాటి వర్షం పడినా పువ్వాడి రాధాకృష్ణ నగర్ చెరువుల్లాగా తలపిస్తున్న పరిస్థితి నెలకొంది. పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని పువ్వాడి రాధాకృష్ణ నగర్ రహదారిని ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. అంతర్గతంగా ఉన్న ఆ రాధారెడ్డి సిమెంట్ రోడ్డుగా మార్చిన పాపాన పోలేదు. చిన్నపాటి వర్షం కురిసిన నీళ్లు చెరువుల్లాగా తలపిస్తూ రాకపోకలకు ఇబ్బందులు గురిచేస్తుంది. ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో వర్షం కురిస్తే వర్షపు నీరు రోడ్ల పైన నీరు నిలబడి బురదమయం అవుతుంది. గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పువ్వాడి రాధాకృష్ణ నగర్ రోడ్డు మీద వర్షపు నీరు నిలబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ఆ ప్రాంతం వైపు వెళ్లేందుకు రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి కేంద్రీకరించి పువ్వాడి రాధాకృష్ణ నగర్ రహదారిలో నీరు నిలవ లేకుండా రోడ్డుకు ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# బాల నారాయణరావు కుటుంబాన్ని పరామర్శించిన బీఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ నగరంలో ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించి న కోటికల్లా బాల నారాయణ రావు కుటుంబాన్ని పరా మర్శించి అనంతరం చావబత్తిన తిరుపాల్ పెద్ద కర్మ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ంలో యూనిట్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, టౌన్ పార్టీ సెక్రటరీ అవనిగడ్డ శేషయ్య, నియోజకవర్గ మహి ళా అధ్యక్షురాలు గంగూలా శివ పార్వతి, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు తాతినేని రాము, రామకృష్ణ రెడ్డి, తు ళ్లూరి కృష్ణ ,బత్తుల శ్రీను, పాండే ఆశీర్వాదం, కాలనీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యలంక సముద్రం ఒడ్డున మంచాల దోపిడీ




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంక సముద్రతీరం వద్ద పర్యాట కులు దోచుకుంటున్నారు మంచం బల్ల వ్యాపారులు. బాపట్ల జిల్లా కేంద్రానికి 8 కిలోమీటర్ల సమీపంలో ఉన్న సూర్యలంక సముద్ర తీరానికి ఆంధ్ర తో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పర్యాటకులు సాఫ్ట్వేర్ ఉద్యోగులు అధిక సంఖ్యలో తీరంలో స్నానాలు చేసేందుకు వస్తున్నారు కొందరు వ్యక్తులు మంచాలు ఏర్పాటు చేసి ఎండ వేడి తట్టుకునేందుకు ఒక్కొక్క మంచానికి గంటకు వంద రూపాయలు వసూలు చేస్తూ పర్యాటకుల జేబులను కొల్లగొడుతున్నారు. ఎవరైనా బాల్లలపై కాసేపు సేదతీరడానికి కూర్చోవా లంటే ఒక్క నిమిషం కూర్చున్న 100 రూపాయలు చెల్లించాల్సిందేనని పర్యటకులతో గొడవకు దిగుతు న్నారు. శని,ఆదివారాల ఆదాయం లక్షల్లో ఉంటుందని అంచనా వేస్తున్నారు ప్రాంత ప్రజలు, వేరే ప్రాంతాల నుంచి సముద్రతీరంలో వచ్చే పర్యాటకు లతో గొడవలు పెట్టుకోవడంతో ఈ ప్రాంతానికి రావడానికి పర్యాటకులు వెనకాడుతున్నారు. మహిళలు స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవడానికి కూడా ఈ సముద్రతీరం వద్ద సదుపాయం లేకపోవడంతో మహి ళలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతు న్నారు. పర్యటకుల మధ్య దుస్తులు మార్చుకోవడానికి అవకాశం లేకపోవడంతో మహిళలు ఏదైనా గోడ పక్కన దుస్తులు మార్చుకుంటుంటే వారి వద్దకు వెళ్లి కూడా డబ్బులు వసూలు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నిబంధన లకు విరుద్ధంగా ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులకు తెలిసి నప్పటికీ వారు కూడా లంచాల మత్తులో మునుగుతూ ఏ మాత్రం పట్టించుకో కుండా పర్యాటకులకు ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష స్పందిం చి భక్తులకు, పర్యాట కులకు వసతులు కల్పించ డంతోపాటు దోపిడీ దందా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

# యువతలో అభ్యుదయ భావాల చైతన్యం పెరగాలి: కోట వెంకటేశ్వర రెడ్డి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్ : ఉన్నత సమాజ నిర్మా ణం కోసం సామాన్యులకు సామాజిక సాంస్కృతిక చైతన్యం, అభ్యుదయ భావాలు పెరగాలని ఊరూర జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో నెలనెలా జరిగే విజ్ఞాన సమీక్ష సమావేశం లో భాగంగా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి జన విజ్ఞాన వేదిక సాంస్కృత విభాగం నాయకులు ఆసోది శంకర్ అధ్యక్ష వహించి మాట్లాడుతూ నేటి యువత మహాకవులు తత్వవేత్తలు రచించిన గ్రంథాలను పుస్తకా లను అధ్యయనం చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు. నేటి యువత ప్రధానంగా సైన్సు, సాంకేతిక శాస్త్ర అవగాహనతో పాటు సినిమా, టీవీ ,మీడియా సాంకేతిక పొందుతున్నారు అయితే మానవ సమాజ పురోగతిలో భాగంగా నీటి ఆధునిక సామాజిక శాస్త్రాలను కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది కాపాడు కోవటం అందరి కర్తవ్యం అని కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సమీక్షా సమావేశం లో ఆ సోది శంకర్ రెడ్డి ఎస్ కె సుభాని, కె.వి.నారాయణ, ప్రదీప్, సిద్దు, కుమార్, అవినాష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

పొదిలి, మేజర్‌న్యూస్: జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శరత్ చంద్ర, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, కొబ్బరికాయ చిప్పలు, పగిలిన సీసాలు, మరియు ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు ఇంటి ఆవరణలో లేకుండా చూసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం 'ఫ్రై డే.. డ్రై డే'గా పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరచి, మళ్ళీ నీరు నింపుకోవాలని సూచించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని



తెలిపారు. ఈకార్యక్రమంలో యు. పి. సీ. సిబ్బంది, యం. సీ. హెచ్. పి లు, ఏ. ఎన్. యం విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగ క్రీడాకారునికి ఆర్థిక సాయం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వేలాది సేవా కార్యక్రమాలలో భాగంగా మరో సేవా కార్యక్రమం దివ్యాంగ క్రీడాకారునికి ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక రోటరీ సామాజిక భవనంలో గురువారం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ క్రీడాకారుడు అయిన పిచ్చుక నాగరాజుకు రోటరీ క్లబ్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా




రోటరీ క్లబ్ సభ్యులు చైనా బీచ్ పేరా వాలీ వరల్డ్ ఛాంపియన్ షిప్‌కు పిచ్చుక నాగరాజు ఎంపికైన సందర్భంగా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. నాగరాజు క్రీడలో ఉన్నతిగా రాణించి అనేక పతకాలు సాధించి, చీరాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ రూ.13వేలు ఆర్థిక సాయం అందజేశామని రోటరీ క్లబ్ సభ్యులన్నారు. ఈ మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, చీరాల కృష్ణమూర్తి, చారుగుళ్ళ గురుప్రసాద్, బందారుపల్లి హేమంత్‌కుమార్, దోగుపర్తి వెంకట సురేష్, జీవై ప్రసాద్, ఎస్వి స్వామి, శేష సాయి, గుర్రం రాఘవరావు తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలలోసౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని 100 పడకల హాస్పిటల్‌లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి పి మాలకొండయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు వైద్యం అందించడంలో గొప్పలు చెప్పుకుంటూ ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని అలాగే కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ ప్రవేటు వైద్యశాల వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. కోట్ల రూపాయలు హాస్పటల్ నిర్మాణాలకు




ఖర్చు చేస్తూ కాంట్రాక్టర్ జేబునింపడానికే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అందులో సౌకర్యాలు కల్పించడం లేదని అందుకే బుధవారం రోడ్డు ప్రమాదం జరిగిన యువకుడిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తే మా దగ్గర సరైన సౌకర్యాలు లేవని వెంటిలేటర్ సౌకర్యం లేదని కావున మీరు మెరుగైన వైద్య కోసం ప్రైవేటు వైద్యశాలను సంప్రదించాలని చెప్పడం కోసమేరుపుగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ ఇటీవల కందుకూరు హాస్పిటల్ పైపై మెరుగులు దిద్ది ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి అని చెప్పి ప్రజలకు మభ్యపెడుతున్నారు తప్ప అందులో సరైన సౌకర్యాలు కల్పించకుండా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సేవ విభాగంలో వెంటే లెటర్ లేకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కందుకూరు వైద్యశాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు నాగులు కుటుంబాన్ని పరామర్శించిన నగర కమీషనర్

## - 15,000 ఆర్థిక సహాయం అందజేత



పొదిలి ,మేజర్ న్యూస్ : స్థానిక నగరపంచాయితీ కార్యాలయం లో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న గాలి ముట్టి నాగులు అనారోగ్యానికి గురై బుధవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న నగర పంచాయతీ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం గాలి ముట్టి నాగులు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం క్రింద రూ 15 వేల రూపాయలను అందజేశారు.గాలిముట్టు నాగులు ఆత్మశాంతించాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. నాగులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో నగర పంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మేస్త్రి కళ్యాణ్, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# గాలి ముట్టి నాగులు అంతక్రియలకు ఆర్థిక సహాయం

పొదిలి, మేజర్ న్యూస్ : పట్టణంలోని బాప్టిస్ట్ పాలెం లో గురువారం మృతి చెందిన గాలి ముట్టి నాగులు భౌతిక కాయాన్ని మానవతా స్వచ్ఛంద



సంస్థ డైరెక్టర్ శ్రావణి వెంకటేశ్వర్లు, కన్వీనర్ ఎలమందరెడ్డి ,ఉపాధ్యక్షులు బండి అశోక్, ఎద్దు నగేష్ రాజకుమార్ లు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. అంత్యక్రియలకు 5000 రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో వేసవిలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడుతున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని 4, 5వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య వచ్చే ప్రాంతాలను ముందుస్తూ గుర్తించి నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. 4, 5వ వార్డులో డీ-బోర్ ద్వారా నీటి సమస్యకు శాశ్విత పరిష్కారం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజు, వైసీపీ నాయకులు నరసయ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే క్రిమినల్ కేసులు

## – చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నందు బైండోవర్ అయిన వారందరూ సత్‌ప్రవర్తనతో కలిగి ఉండి, ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు ఆటంకము కలిగించకుండా ఉండాలని, అట్లు కాని యెడల ఎవరైనా ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు విఘాతము కలిగించినట్లయితే, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ విధించిన జరిమానా కట్టడముతో పాటు, చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయటం జరుగుతుందని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిదిలో గత చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు మరియు నాగులుప్పలపాడు మండలాల పోలీస్ స్టేషన్‌ల పరిదిలో గల రౌడీ షీటర్స్, సమస్యలు సృష్టించేవారు, గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వారు, నేర చరిత్ర ఆధారంగా మరియు అన్ని రాజకీయ పక్షాల వారిలో సమస్యలు సృష్టించేవారు, గుర్తించి, ఎన్నికల సందర్భంగా ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండుటకు గాను, ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండుటకు గాను, ఎన్నికలు సజావుగా జరుగుటకు గాను ముందస్తు చర్యలో భాగంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 1126 మందిని, సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ పరిదిలో 548 మందిని, మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిదిలో 763 మందిని, నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిదిలో 804 మందిని, మొత్తం 3241 మందిని సత్‌ప్రవర్తన నిమిత్తం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద సెక్షన్ 107 సిఆర్‌పిసి మరియు 110 (ఈ)సిఆర్‌పిసి క్రింద బైండోవర్ చేయటం జరిగిందని, 6 నెలలు మరియు 12 నెలలు కాల పరిమితిలో సత్‌ప్రవర్తన కలిగి ఉండేలాగున సెల్ఫ్ బాండ్ వారిపైన జారీచేయడమైనదని, అట్లకాకుండా సెల్ఫ్ బాండ్ నిబంధనలు ఉల్లఘించి ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు భంగం కలిగించినట్లయితే ఆ వ్యకులపై జరిమానా క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.1 లక్ష కట్టేలాగున పూచీకత్తు జారీచేయటం జరిగిందని సి.ఐ.దుర్గా ప్రసాదు తెలిపారు.

# మొరబోయిన,చప్పిడిలను పరామర్శించిన కందుల





కొనకొనమిట్ల ,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడి మార్కాపురం లోని కందుల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, కొనకనమిట్ల మండల కన్వీనర్ మొరబోయిన బాబురావు యాదవులను గురువారం మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పరామర్శించారు. టిడిపి అభ్యర్థి నారాయణరెడ్డిని కలిసేందుకు కారులో బయలుదేరిన మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మండల కన్వీనర్ మొరబోయిన బాబురావు యాదవ్ కు ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కారు టైరు పేలిపోవడంతో మార్కాపురం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన అక్కడి ప్రజలు హుటాహుటిన క్షతగాత్రులను మార్కాపురంలోని కందుల హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదంలో గాయపడిన చప్పిడి, మొరబోయిన లను పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు.

# సమాజ భాగస్వామ్యంతో నివారిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: డెంగ్యూ వ్యాధిని సమాజ భాగస్వామ్యంతో నివారిద్దామని పీపీపీ యూనిల్ అధికారి డాక్టర్ వై యాకోబు పిలుపునిచ్చారు. ప్రపంచం డెంగ్యూ నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం పట్టణ పరిధిలోని పలు ప్రధాన



రహదారులలో డెంగ్యూ నివారణకై అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యాకోబు మాట్లాడుతూ ముఖ్యంగా మనం నివసించే ప్రదేశాల చుట్టు ప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణయ్ నందా, చింతా శేషుబాబు, కేపీ దాసు, అనిల్‌కుమార్, బేబిమ్మ తదితరులున్నారు.

# ఈ భానుమతి సినిమాకు ఓ బహుమతి

**హీరోయిన్ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన మొదటి సినిమా నుంచి విభిన్న పాత్రల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. సెలక్టివ్గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ను సొంతం చేసుకుంది. తన తొలి తెలుగు సినిమా ఫిదా నుంచి మొన్న వచ్చిన విరాటపర్వం వరకు అన్ని విభిన్నమైన పాత్రల్లోనే నటిస్తూ అభిమానులను అలరిస్తుంది. న్యాచులర్ బ్యూటీ సాయి పల్లవి. గ్లామరస్ పాత్రలకు దూరంగా ఉంటూ పాత్రకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలే చేస్తు వస్తుంది. అలా సెలక్టివ్ సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు పొందింది.**



అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్గా ఎదిగిన సాయి పల్లవికి సౌత్లో మంచి ఫ్యాన్స్ ఫాలోయింది. ముఖ్యంగా ఆమె దాన్స్కి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందనడంలో సందేహం లేదు. డాక్టర్ చదివిన సాయి పల్లవి సహజనటికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతుంటారు.రెమ్యునరేషన్ను బట్టి కాకుండా కేవలంపాత్రను బట్టి ఆమె సినిమాలను సెలెక్ట్ చేసుకుంటారు. సినిమాల్లో గానీ, ఫంక్షన్స్ కి గానీ సారీ, చుడీదార్స్ తో ఎక్కువగా కనిపిస్తారు. గ్లామర్ షోకి చాలా దూరంగా ఉంటారు. అందుకే ఆమెను చాలామంది ఇష్టపడతారు. సాయి పల్లవి తెలుగులో మొదటి సినిమా ఫిదా. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వటంతో తెలుగులో వరుస సినిమాలతోదూసుకుపోయింది. ఇక హద్దులు దాటే గ్లామర్ షోకు సైతం సాయి పల్లవి దూరంగా ఉంటుంది. ఇదే సాయి పల్లవిని ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని కట్టబెట్టింది.

నేచురల్ బ్యూటీగా, లేడీ పవర్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకుంది. తన సహజ నటనతో పాటు మేకప్ లేకుం డా నేచురల్ లుక్ లోకనిపిస్తూ ఆకట్టుకుంటుంది. ప్రేమమ్ సినిమాతో మలయాళీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ. ఫిదా మూవీతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రంలో సాయి పల్లవి యాక్టింగ్, డాన్స్, లుక్స్ చూసి ఫిదా అయిపోయారు. ప్రస్తుతం నాగ చైతన్య సరసన తండేల్ మూవీలో నటిస్తుంది. అలాగే హిందీలో రామాయణ్ చిత్రంలో సీత పాత్ర పోషిస్తుంది. సూపర్ నేచురల్యాక్టింగ్, యాక్టింగ్ టాలెంట్ ఉన్న సాయి పల్లవి ఫిదా సినిమాతో ఇక్కడి ప్రేక్షకులకు పరిచయమైంది. తెలంగాణ యాసలో తన పెర్ఫామెన్స్తో అదరగొట్టేసింది. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, కణం, పడి పడి లేచే మనసు వంటి సినిమాలతో వరుసగా అలరిస్తూ పోయింది. తర్వాత నాగచైతన్యతో కలిసి లవ్స్టోరీతో భారీ హిట్ను అందుకుంది. ! ఈ క్రమంలోనే పలు తమిళ సినిమాల్లోనూ నటించి మెప్పించింది. ఆమె చేసిన దియా, మారి 2, అథిరన్, పావ కథైగల్ వంటి సినిమాలు మంచి టాక్నే తెచ్చుకున్నాయి. ఇంకా చెప్పాలంటే టాక్ ఎలా ఉన్నా ఆమె నటనకు ఎప్పటికప్పుడు క్రేజ్ మరింత పెరుగుతూ వచ్చింది. తెలుగులో చివరిగా నానితో శ్యామ్ సింగరాయ్, రానాతో విరాటపర్వం వంటి చిత్రాలు చేసింది. ఇందులో శ్యామ్ సింగరాయ్బాక్సాఫీస్ దగ్గర బాగా ఆడగా, విరాట పర్వం పర్వాలేదని ఎందింది. ఇక చివరిగా ఆమె లేడి ఓరియెంటెడ్గార్గి చిత్రంతో అటు తమిళంతో ఇటు తెలుగులో మెప్పించింది.



సాయి పల్లవి 1992లో కోయంబత్తూర్లో జన్మించింది. చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి పెంచుకున్న ఈ అందాల తార 20 ఏళ్ల వయసులో చిన్న పాత్రల్లో నటించడం ప్రారంభించింది. అదే సమయంలో చదువును కూడా కొనసాగించింది. 2015లో ప్రేమమ్ సినిమాతో హీరోయిన్గా అరంగేట్రం చేసింది. ఇది బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఈ సక్సెస్తో సినిమా ఇండస్ట్రీలో సెటిల్ కావాలని ఎవరైనా అనుకుంటారు కానీ సాయి పల్లవి అందుకు విభిన్నంగా ఆలోచించింది. మెడికల్ డిగ్రీని పూర్తి చేయాలని నిర్ణయించుకుంది. దీనికోసం జార్జియాలోని టిబిలిసీ (త్బిలిసి)కి వెళ్లి చదువు చదివింది. 2016లో డాక్టర్గా అర్హత సాధించాక భారతదేశానికి తిరిగి వచ్చింది.



వైద్య వృత్తిని కొనసాగిస్తూనే, మళ్లీ నటనలోకి ప్రవేశించింది. 2016 నుంచి సాయి పల్లవి కలి, మిడిల్ క్లాసు అబ్బాయి, ఫిదా, మారి 2, అతిరన్, లవ్ స్టోరీ, శ్యామ్ సింగ రాయ్ వంటి సినిమాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. గార్గి (2022) చిత్రంలో అద్భుతమైన నటనకు గాను అనేక ఉత్తమ నటి అవార్డులు అందుకుంది. లవ్ స్టోరీ సినిమా ఆమెకు కమర్షియల్ హిట్ను అందించింది. ఇది బాక్సాఫీస్ వద్ద రూ. 60 కోట్లు వసూలు చేసింది. అలా సినిమాల్లో రాణిస్తూ నేడు సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో మోస్ట్ పాపులర్ హీరోయిన్స్లో ఒకరిగా నిలుస్తోంది



ఇక గార్గి(2022) తర్వాత సాయి పల్లవి మళ్లీ స్క్రీన్పై కనిపించలేదు. కేవలం ఆధ్యాత్మిక ప్రదేశాల టూర్లకు తిరుగుతూ ప్రొఫెషనల్లైఫ్కు కాస్త గ్యాప్ ఇచ్చింది. ఇక ఈ మధ్యనే ఆమె చెల్లికి కూడా ఎంగేజ్మెంట్అయింది. ఈ హడావుడిలోనే గడిపేసింది. ప్రస్తుతం తమిళంలో శివ కార్తికేయన్తో ఓ మూవీ చేస్తోంది. ఇక రీసెంట్గా రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో నాగచైతన్యతో కలిసి చేస్తున్న తండేల్ ఒకటి. ఇది సీ అండ్ లవ్ బ్యాక్డ్రాప్తో తెరకెక్కుతోంది. త్వరలోనే హిందీలో అమీర్ ఖాన్ కొడుకు సినిమాతో అరంగేట్రం ఇవ్వనుంది. సౌత్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో సాయిపల్లవి ఒకరు. స్కిన్ షో చేయదు... రొమాంటిక్ సీన్స్ లో నటించదు.మరీ పొట్టి బట్టలు వేసుకోదు..అయినా సరే సాయి పల్లవి క్రేజ్ మాత్రం ఓరేంజ్ లో ఉంటుంది. ఆమె కోసం క్యూ కడుతుంటారు మేకర్స్.. టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ బ్యూటీ ఈ భామ. అద్భుత నటన, ఆకట్టుకునే రూపం ఈ చిన్నదాని సొంతం ఒక్కటే పీస్.. హైబ్రీడ్ పిల్ల. సాయి పల్లవి జన్మదినోత్సవ శుభాకాంక్షలు

# స్ట్రాంగ్ రూములకు పటిష్ట భద్రత

**కౌంటింగ్ వరకు అనునిత్యం పర్యవేక్షణ**

**రైజ్‌లో భద్రత ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా ఏర్పాట్లను గురువారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీసెగ్మెంట్స్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఈవిఎం యునిట్స్ తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి అనువుగా బ్యారికేడింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యక్తులు, అనధికార వ్యక్తులు, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

పవర్ బ్యాకప్ సౌకర్యంతో సిసిటివి ఏర్పాటు చేయడంతో పాటు లైటింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, అవసరం మేరకు జనరేటర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూములో సిసిటివి ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లను 24 గంటలు మూడు షిప్టుల్లో పరిశీలించేలా ప్రతి షిప్ట్‌కు ఇద్దరు గజిటెడ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పని చేయాలని ఆయన పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించేలా రెవెన్యు, పోలిసు అధికారులతో ఒక టీంను కుడా ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం జరిగిదన్నారు.

మూడంచెల విధానంలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్.పి తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, ఒంగోలు, దర్శి నియోజక వర్గాల ఆర్.ఓలు సుబ్బారెడ్డి, లోకేశ్వరరావు, హౌసింగ్ పిడి పేరయ్య, ఆర్ అండ్ బిఎస్.ఈ దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రను కలిసిన దాసరిపల్లె కార్యకర్తలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కాటేపల్లి చిన్న ఆవులయ్య ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కలసిన పంచాయతీలో జరిగిన ఓట్ల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ కోసం ప్రత్యేకంగా నాకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎన్‌డిఏ కూటమి విజయం సాధిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరిపల్లె కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ కావాలి

**– జిల్లా వైద్యాధికారి డా. సురేష్‌కుమార్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ కావాలని, ఆ దిశగా వైద్యాధికార సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్యాధికారి డా. డి. సురేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన ఛాంబర్‌లో జిల్లాలోని పట్టణ ఆరోగ్యకేంద్రంలో పని చేస్తున్న క్యాడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.సి.హెచ్, చేయిల్డ్ హెల్త్, ఇమ్మునిజేషన్, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై లక్ష్యాలను అధిగమించాలన్నారు.

ప్రతీ ఆరోగ్య కార్యకర్త ప్రతి గర్భిణీ స్త్రీని సకాలంలో రిజిస్టర్ చేసి వారి వివరాలను ఆర్.సి.హెచ్ పోర్టల్ నందు అప్ లోడ్ చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీస్త్రీకి యమ.సి.పి కార్డ్‌ను అందచేసి అన్ని వివరములను నమోదు చేసి సంబంధిత వైద్య అధికారిచే ధృవీకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ మాధవీలత, డి.పి.యమ్.ఓ డాక్టర్ వాణిశ్రీ, డి.పి.హెచ్.యన్.ఓ సుగుణమ్మ, డి.పి.ఓ సుబ్బలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికార యంత్రాంగానికి సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్సు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్నీ గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులను శుబ్రపరచి ఫ్రైడే డ్రై డేను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా పంచాయితి అధికారిని ఆదేశించారు. దర్శి పరిసర ప్రాంతాలలో ఈ సంవత్సరం డెంగ్యూ కేసులు అధికంగా నమోదు అయినందు కారణంగా నివారణ చర్యలను చేపట్టవలసినధిగా పంచాయతి అధికారులు, పశు సంవర్ధక శాక వారు సంయుక్తంగా కలిసి పనిచేయాలన్నారు. వెక్టార్ కంట్రోల్ యాప్ పెండింగ్ లేకుండా చూడాలని డి. యమ్.హెచ్.ఓ కు సూచించారు. అలానే మునిసిపల్ కమీషనర్స్‌కు సూచించారు. అన్ని శాఖలు కలిసి పనిచేయాలని తెలియచేశారు. యాంటి లార్వాల్ ఆపరేషన్లు సమర్ధవంతంగా నిర్వహించాలని పంచాయతి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శాకల వారీగా డెంగీ వ్యాది నివారణకు, దోమలను అరికట్టుటకు తీసుకోవలసిన చర్యలను చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ, డి.పి.ఓ వైద్య విధాన పరిషత్, వైద్య ఆరోగ్య శాఖ, ఐ.సి.డి.ఎస్, డి.ఆర్.డి.ఏ, ఎస్.సి.- రూరల్ వాటర్ సప్లై, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఇండస్ట్రీస్ మేనేజర్, జెడి ఫిషరీస్, డిడి మైన్స్ సోషల్, బిసి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్పీ





బాపట్ల మేజర్‌న్యూస్: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ పీకేట్‌లను నిర్వహిస్తున్నారు.

అదేవిధంగా ఆ ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అవాంఛ నీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలు గురించి, తదనంతర పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచిస్తున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల రోజు, తదనంతర పరిణామాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ పీకేట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఆ ప్రాంతాలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలకు రక్షణగా



పోలీసులు విధులు నిర్వహి స్తున్నారన్నారు. పీకేట్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతంలోని పరిస్థితులు ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే వారి గురించి పైఅధికారులకు సమాచారం అందించా లన్నారు. విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖా పరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని, అవాంఛనీయ ఘటనలకు ఎవరైనా పాల్పడితే వారిపై తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.